ప్రజల చేతిలో
www.ayudamdaily.com
# ఆయుధం
The Common People's Voice
శుక్రవారం | ఆగస్టు 14, 2026 | సంపుటి : 7 | సంచిక : 66 | పేజీలు : 2



2 లో

## 'హర్ ఘర్ తిరంగా' బైక్ ర్యాలీ

- దేశభక్తి చాటిచెప్పిన శివనగర్ మండల తిరంగా బైక్ ర్యాలీ!

### రాహుల్ గాంధీ అహంకారం

## వర్షా కాల సమావేశాలు బలి

- బీజేపీ ఫైర్
- చర్చలకు సిద్ధమని చెబుతున్నప్పటికీ మొండితనంగా వ్యవహరించారు
- బీజేపీ ఎంపీ రవిశంకర్ ప్రసాద్



**ఢిల్లీ, ఆయుధం:** కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై బీజేపీ తీవ్రస్థాయిలో విరుచుకపడింది. రాహుల్ గాంధీ అహంకారం ధోరణి వల్లే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు పూర్తిగా వృథా అయ్యాయని బీజేపీ సీనియర్ నేత, ఎంపీ రవిశంకర్ ప్రసాద్ ధ్వజమెత్తారు. గురువారం దిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలీసుల చర్యలపై చర్చించేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా ముందుకు వచ్చినా, ప్రతిపక్షాలు సభను జరగనివ్వకుండా అడ్డుకున్నాయని ఆరోపించారు.

"హోం మంత్రి అమిత్ షానే స్వయంగా మీడియా ముందుకు వచ్చి, 'పోలీసులకు సంబంధించిన సంఘటనలపై జరిగే పూర్తి చర్చను వినడానికి, వారి వాదనలన్నింటిపై స్పందించడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు కూడా చర్చకు సిద్ధమన్నారు. కానీ, ప్రతిపక్షాలు వాటిని పట్టించుకోలేదు. అంతేకాదు, మరో విషయం కూడా నేను మీకు తెలియజేయాలని అనుకుంటున్నా. దిల్లీ నిరసనల్లో పోలీసు చర్యకు సంబంధించి అమిత్ షా రాజీనామా చేయాలని విపక్షాలు అంటున్నాయి. అయితే, రాహుల్ గాంధీకి పరిపాలనపై అవగాహన లేదా? పోలీసులు జరిపే కాల్పులకు హోంమంత్రి ఆదేశాలు ఇస్తారా? అక్కడ ఉండే మెజిస్ట్రేట్లు, డిప్యూటీ పోలీస్ కమిషనర్లు ప్రోటోకాల్ ప్రకారం నిర్ణయాలు తీసుకుంటారు."
రవిశంకర్ ప్రసాద్, బీజేపీ ఎంపీ

'మొండితనంతో రాజకీయాలు ముందుకు సాగవు'
దేశ రాజకీయాలు మొండితనంతో నడవవని బీజేపీ ఎంపీ రవి ప్రసాద్ వ్యాఖ్యానించారు. 'ఏదైనా నా పద్ధతిలోనే చేస్తా, నా మాటే చెల్లుతుంది' వంటి ఆలోచన ధోరణితో దేశ రాజకీయాలు, పార్లమెంట్ ముందుకు సాగవని విమర్శించారు. సభా సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి జరగుతున్న పరిణామాలను తీవ్రంగా ఖండించారు. "ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరిస్తున్న ఆ వ్యక్తికున్న అహంకారం, బాధ్యతారాహిత్యం, 'అంతా తమకే చెందుతుందనే' ధోరణి కారణంగా పార్లమెంటు వర్షాకాల సమావేశాలన్నీ వృథా అయ్యాయి. రాహుల్ గాంధీ తండ్రి ఇతర కుటుంబీకులు ప్రధానమంత్రులుగా పనిచేశారు. ప్రధానమంత్రి నివాసానికి ఉండే ప్రాముఖ్యత గురించి ఆయనకు తెలుసు. అయినప్పటికీ, రాహుల్ తన సోదరితో కలిసి అనుమతి లేకుండానే ప్రధానమంత్రి నివాసం ముందు కూర్చున్నారు" అని రవి ప్రసాద్ వ్యాఖ్యానించారు.

అలాగే, ఝార్ఖండ్‌లో లేవనెత్తిన అంశంపై కూడా రవి ప్రసాద్ ప్రస్తావించారు. ఝార్ఖండ్‌లో విద్యార్థులపై జరిగిన పోలీసు చర్య గురించి రాహుల్ ఎందుకు మౌనంగా ఉంటున్నారని ప్రశ్నించారు. ఝార్ఖండ్‌లో విద్యార్థులపై లాఠీఛార్జ్, కాల్పులు జరుగుతున్న ఎందుకు నోరుమెదపడం లేదని అన్నారు. ఈ సంఘటనలపై ముంబయి నుంచి దిల్లీ వరకు ఉన్న మేధావులు ఎందుకు నోరు విప్పడం లేదని మండిపడ్డారు.



### హిందూ ముస్లింల మధ్య

## నాకు తేడా లేదు


### కాంగ్రెస్ ఉన్నంతకాలం సెక్యులర్ వర్గాలకు మనుగడ

- హిందు, ముస్లింలు కాంగ్రెస్‌కు రెండు కళ్లు
- రాష్ట్రంలో మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు
- సీఎం రేవంత్ రెడ్డి
- కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌లో మైనారిటీస్ ఎక్స్‌లెన్స్ సమ్మిట్

**హైదరాబాద్, ఆయుధం:** కాంగ్రెస్ పార్టీ ఉన్నంతకాలం దేశంలో సెక్యులర్ వర్గాలకు మనుగడ ఉంటుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హిందూ, ముస్లింలను రెండు కళ్లలా కాంగ్రెస్ చూస్తోందని చెప్పారు. నగరంలోని కొమురం భీమ్ ఆదివాసీ భవన్‌లో మైనారిటీస్ ఎక్స్‌లెన్స్ సమ్మిట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌తో కలిసి సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

"రాష్ట్రంలో మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లను కాంగ్రెస్ ఇచ్చింది. వాటిని రద్దు చేయాలని కొందరు హైకోర్టు, సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గుజరాత్‌లో మైనార్టీ రిజర్వేషన్లు రద్దు చేసి చూపాలని సవాల్ విసిరాం. లౌకిక వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ పోరాడుతుంది. బాక్సింగ్ క్రీడాకారిణి నిఖత్ జరీన్‌కు గ్రూప్ 1 ఉద్యోగం, రూ.3కోట్ల ప్రోత్సాహకం ఇచ్చాం.

బీఆర్ఎస్ హయాంలో గ్రూప్ 1 నియామకాల ఊసే లేదు. ఒకసారి నియామకాలు చేపట్టినా పల్లీ, బఠానీల్లా ప్రశ్నపత్రాలు అమ్మారు. గత ప్రభుత్వం ఆర్ఎంపీ వైద్యుడిని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో సభ్యుడిని చేసింది. మా ప్రభుత్వం వచ్చాక టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశాం. అందులో విద్యావంతులను నియమించాం. టీజీపీఎస్సీ ద్వారా గ్రూప్ 1 పోస్టులు భర్తీ చేశాం. గ్రూప్ 1 రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంకోర్టు వరకు వెళ్లారు. అక్కడ మంచి న్యాయవాదిని పెట్టి వాదనలు వినిపించాం. తద్వారా నియామకాలు పూర్తిచేశాం. గ్రూప్ 2, 3, 4 పోస్టుల విషయంలోనూ కోర్టుల్లో పోరాడి ఉద్యోగాలు భర్తీ చేశాం"అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు





### సీఎం పర్యటనకు పకడ్బందీగా

## ఏర్పాట్లు చేయాలి

- అధికారులకు మంత్రి సీతక్క ఆదేశాలు
- పైలాన్ నిర్మాణ పనులు, నూతన కలెక్టరేట్ భవన సముదాయం పరిశీలన

**ములుగు, ఆయుధం:** ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో చేపడుతున్న ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. ములుగు జిల్లాలో ఈ నెల 16 న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏర్పాటు చేస్తున్న పైలాన్ నిర్మాణ పనుల పురోగతిని, నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని గురువారం రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కి ఇప్పటి వరకు పూర్తయిన పనులు, ఇంకా చేపట్టాల్సిన పనుల వివరాలను పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్ వివరించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పూర్తి చేయాలని అధికారులను సూచించారు. పైలాన్ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పనుల నిర్వహణలో ఎలాంటి జాప్యానికి తావులేకుండా సంబంధిత శాఖల అధికారులు, గుత్తేదారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. అనంతరం నూతన కలెక్టరేట్ భవన సముదాయాన్ని పరిశీలించిన మంత్రి, భవనంలోని వివిధ విభాగాలు, కార్యాలయ గదులు, సమావేశ మందిరాలు, పరిసరాల్లో చేపడుతున్న పనులను పరిశీలించారు. కలెక్టరేట్ ప్రాంగణంలో పారిశుధ్యం, విద్యుత్, తాగునీరు, రహదారులు, పార్కింగ్‌తో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూర్చాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి లోటుపాట్లకు అవకాశం లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అప్పగించిన బాధ్యతలను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. అనంతరం పాత్రికేయులతో మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఈ నెల 16వ తేదీన ముఖ్యమంత్రి ఎనిముల రేవంత్ రెడ్డి ములుగు నియోజకవర్గంలో పర్యటించనున్నారని తెలిపారు. మధ్యాహ్నం సమయంలో మేడారం చేరుకుని శ్రీ సమ్మక్క -సారలమ్మ వనదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని (మిగతా 2 లో..)



### రైతుల పంటలు కాపాడటమే

## ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్ నుండి సాగు నీరు విడుదల చేయలేదు
- ఒక్క దేవాదుల ఎత్తిపోతల పథకం నుండి మాత్రమే సాగు నీరు విడుదల చేస్తున్నాం
- రైతులందరు నీటిని సద్వినియోగం చేసుకొని పంటలను కాపాడుకోవాలి
- వాస్తవాలు ప్రజల దృష్టికి రావాలి కానీ తప్పడు ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదు
- కేటీఆర్, హరీష్ రావులకు ఏదో జబ్బు ఉన్నట్లు ఉంది
- ఆనాడు కేసీఆరే బేసిన్ లు లేవు... బేషజాలు లేవు అన్నాడు....
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

2 లో



## ఫొటోగ్రాఫర్ హరీష్‌కు ఘన సన్మానం

**హనుమకొండ, ఆయుధం:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జాతీయ స్థాయిలో నిర్వహించిన కాంపిటేషన్లో "బెస్ట్ అచీవ్ మెంట్ అవార్డ్" కు ఎంపికైన గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు, ఆంధ్రజ్యోతి దినపత్రిక డిప్యూటీ చీఫ్ ఫోటోగ్రాఫర్ వీరగోని హరీష్ ను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ కమిటీ ఘనంగా సన్మానించింది. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు ఆధ్వర్యంలో హరీష్ ను శాలువా కప్పి, మెమోంటో అందజేసి సత్కరించారు. ఇప్పటికే ఎన్నో అవార్డులు అందుకున్న హరీష్ రానున్న రోజుల్లో మరింత ప్రతిభా వంతంగా పనిచేస్తూ మరిన్ని అవార్డులు పొందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొళ్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం కుమార్, బొడిగె శ్రీను, అల్లం రాజేష్ వర్మ, యంసాని శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీలు సంపేట సుధాకర్, పెద్దపల్లి వరప్రసాద్, పోడిచెట్టి విష్ణువర్ధన్, కార్యవర్గ సభ్యులు వీరగోని హరీష్, జనగాని ఆంజనేయులు, ఎం.డి.నయీమ్ పాష, కమటం వేణుగోపాల్, నన్నపనేని భరత్ కుమార్, మంచాల రాజు, బలువారి విజయరాజ్ లు పాల్గొన్నారు.



## ఫొటో జర్నలిస్ట్ ప్రతాప్‌కు కేటీఆర్ అభినందనలు

**సిరిసిల్ల, ఆయుధం;** ఫొటో జర్నలిస్ట్ ప్రతాప్‌కు మాజీ మంత్రి కేటీఆర్ అభినందనలు తెలిపారు. ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఫొటో జర్నలిస్టు అసోసియేషన్ (ఏపీపీజేఏ) వరంగల్ కాశిబుగ్గకు చెందిన నమస్తే తెలంగాణ రాజన్న సిరిసిల్ల జిల్లా స్టాఫ్ ఫొటోగ్రాఫర్ మేరుగు ప్రతాప్‌ను బెస్ట్ అచీవ్‌మెంట్ అవార్డుకు ఎంపిక చేసింది. ఫార్మ్ వర్కర్స్ (వ్యవసాయ కూలీలు ) అంశంపై ఆయన తీసిన ఫొటోకు ఈ పురస్కారం దక్కింది. ఫొటోగ్రఫీలో వరుసగా అవార్డులు అందుకుంటున్న ప్రతాప్‌ను బుధవారం సిరిసిల్ల పట్టణంలో బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని అవార్డులు, రివార్డులు సాధించాలని ఆకాంక్షించారు.

## విజయ డెయిరీ పునరుద్ధరణకు చర్యలు

- పాడి రైతులకు అండగా నిలిచి, పాల ఉత్పత్తిని పెంచాలి
- హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్
- రోజుకు 15 వేల లీటర్ల పాల సేకరణ లక్ష్యంగా కార్యాచరణ



2 లో

### ప్రజా సమస్యల పరిష్కారానికి

## అధికారులు తక్షణమే స్పందించాలి

- ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు
- బల్దియా కమిషనర్ టి.వెంకన్నతో కలిసి 14వ డివిజన్ సమస్యలపై సమీక్ష
- డివిజన్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చిన స్థానికులు

**వరంగల్, ఆయుధం:** ప్రజా సమస్యల పట్ల అధికారులు తక్షణమే స్పందించి, వాటి పరిష్కారానికి సమన్వయంతో చర్యలు చేపట్టాలని వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు సూచించారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 14వ డివిజన్‌లో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారంపై గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం నిర్వహించారు.



2 లో



# అవయవ దానం.. మహా దానం

- సమాజానికి దిక్సూచిగా నిలిచిన ఇల్లందుల వెంకటేశ్వర్లు కు సత్కారం
- బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు

**వరంగల్, ఆయుధం:** జాతీయ అవయవ దాన దినోత్సవం సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం 39వ డివిజన్‌కు చెందిన ఇల్లందుల వెంకటేశ్వర్లు సమాజానికి ఆదర్శంగా నిలిచారు. తన మరణానంతరం దేహాన్ని కాకతీయ మెడికల్ కాలేజీ కి అందజేసేందుకు ఆయన తీసుకున్న నిర్ణయం అత్యంత హర్షణీయమని వారు కొనియాడారు. వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మాదాసు రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఇల్లందుల వెంకటేశ్వర్లును గంట రవికుమార్, ఎర్రబెల్లి ప్రదీప్ రావు శాలువాతో ఘనంగా సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మరణించిన తర్వాత కూడా మరొకరికి జీవం పోసే అవయవ దానం, వైద్య విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడే దేహ దానం అత్యంత పవిత్రమైనవని అన్నారు. వెంకటేశ్వర్లు తీసుకున్న ఈ నిర్ణయం సమాజంలో ఎంతోమందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పేర్కొన్నారు. సమాజ హితం కోసం ప్రతి ఒక్కరూ అవయవ దాన అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ నాయకులు జీలకర్ర వీరస్వామి, దండు చక్రపాణి, ఇనుముల అజయ్, సగరపు వీరస్వామి, దామెర సదానందం, మాదాసు శ్యామ్, కట్కూరి మణికంత, చింత అశోక్, ఎం.డి.గౌస్ పాషా పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు

# తక్షణమే స్పందించాలి

- ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు
- బల్దియా కమిషనర్ టి.వెంకన్నతో కలిసి 14వ డివిజన్ సమస్యలపై సమీక్ష
- డివిజన్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చిన స్థానికులు



**వరంగల్, ఆయుధం:** ప్రజా సమస్యల పట్ల అధికారులు తక్షణమే స్పందించి, వాటి పరిష్కారానికి సమన్వయంతో చర్యలు చేపట్టాలని వర్ధన్నపేట శాసనసభ్యులు కే.ఆర్. నాగరాజు సూచించారు. వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని 14వ డివిజన్‌లో నెలకొన్న వివిధ సమస్యల పరిష్కారంపై గురువారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో సమావేశం నిర్వహించారు. బల్దియా కమిషనర్ టి.వెంకన్నతో కలిసి ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు సమావేశంలో పాల్గొని, డివిజన్‌లోని సమస్యలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు శానిటేషన్, ఇంజినీరింగ్, శ్మశానవాటికలు, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, విద్యుత్ తదితర సమస్యలను ఎమ్మెల్యే, కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు మాట్లాడుతూ, నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను సీఎం ఎ.రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. నగరంలో సమగ్ర భూగర్భ డ్రైనేజీ (UGD) వ్యవస్థ ఏర్పాటుకు ముఖ్యమంత్రి పెద్దఎత్తున నిధులు కేటాయించారని, అందులో సింహభాగం తన నియోజకవర్గానికి, ముఖ్యంగా 14వ డివిజన్‌కు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డివిజన్‌లో నెలకొన్న సమస్యలను అధికారులు సమన్వయంతో పనిచేసి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కబ్జాల నియంత్రణకు చర్యలు చేపట్టామని తెలిపారు. తన నియోజకవర్గంలో పెద్ద సంఖ్యలో విలీన గ్రామాలు ఉన్నాయని, మడికొండ, హసన్‌పర్తి, మామునూరు ప్రాంతాల్లో పేద, సామాన్య ప్రజలు అధికంగా నివసిస్తున్నారని పేర్కొన్నారు.

భారీ వర్షాలు కురిసిన సమయంలో ఇళ్లలోకి మురుగునీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు ప్రజల సమస్యలను మానవీయ కోణంలో పరిగణించి శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే సూచించారు.

బల్దియా కమిషనర్ టి.వెంకన్న మాట్లాడుతూ, 14వ డివిజన్‌లో గుర్తించిన సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. డివిజన్‌లో ఇంజినీరింగ్‌కు సంబంధించి 62 పనులు మంజూరు కాగా, 39 పనులు పూర్తయ్యాయని, 8 పనులు పురోగతిలో ఉన్నాయని, మరో 8 పనులు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని వివరించారు. మిగిలిన పనులు అగ్రిమెంట్ దశలో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ రాజ్‌కుమార్, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, వెటర్నరీ వైద్యులు గోపాల్‌రావు, ఎంహెచ్ఓ డా. రాజేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సంతోష్‌బాబు, ఏసీపీ ఖలీల్, డీఈలు, ఏఈలు, స్థానిక డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయ డైరీ పునరుద్ధరణకు చర్యలు

- పాడి రైతులకు అండగా నిలిచి, పాల ఉత్పత్తిని పెంచాలి
- కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్
- రోజుకు 15 వేల లీటర్ల పాల సేకరణ లక్ష్యంగా కార్యాచరణ



**హనుమకొండ, ఆయుధం:** విజయ డైరీ పునరుద్ధరణకు త్వరలోనే చర్యలు చేపడతామని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు. రైతులు పశుపోషణపై దృష్టి సారించడం ద్వారా వ్యవసాయంతో పాటు నిరంతర ఆదాయాన్ని పొందవచ్చని, రైతులు తమ అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన పశువులను స్వయంగా ఎంపిక చేసుకోవడం ద్వారా పాడి పరిశ్రమను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ విజయ డైరీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పాల సేకరణ కేంద్రం, పాల శీతలీకరణ కేంద్రం, బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు, పాలు పరీక్షించే ప్రయోగశాలను పరిశీలించి, అక్కడి కార్యకలాపాలు, పాల సేకరణ, నాణ్యతా ప్రమాణాలు, పాల ఉత్పత్తుల తయారీ తదితర అంశాలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం పాడి రైతుల సంక్షేమ సంఘం సభ్యులు, రైతులు, బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు పశువులను పోషించడం ద్వారా నిరంతర ఆదాయం పొందడంతో పాటు ప్రజలకు నాణ్యమైన, స్వచ్ఛమైన పాలను అందించడంలో భాగస్వాములు కావచ్చని అన్నారు.

విజయ డైరీతో పశుసంవర్ధక శాఖను అనుసంధానం చేసి, పాడి రైతులకు ఆధునిక పశుపోషణ పద్ధతులు, పశువుల ఎంపిక, పశువైద్య సేవలు, పాల ఉత్పత్తి పెంపు తదితర అంశాలపై అవగాహన కల్పించాలని సూచించారు. ఇందుకోసం సంబంధిత శాఖల అధికారులతో త్వరలోనే సమన్వయ సమావేశం నిర్వహించి కార్యాచరణ రూపొందిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు మరింత నాణ్యమైన, స్వచ్ఛమైన పాలను అందించే దిశగా విజయ డైరీ కృషి చేయాలని సూచించారు. ఎలాంటి రసాయనాలు కలపకుండా స్వచ్ఛమైన పాలను అందించేందుకు విజయ డైరీ చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. విజయ డైరీకి పూర్వ వైభవం తీసుకురావడంతో పాటు పాలతోపాటు నెయ్యి, పన్నీరు తదితర ఇతర పాల ఉత్పత్తులను విస్తృతంగా తయారు చేసేలా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన యంత్రాలు, మౌలిక వసతులను సమకూర్చేందుకు చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు.

విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ ధనరాజ్ మాట్లాడుతూ, ప్రస్తుతం రోజుకు సుమారు 6 వేల లీటర్ల పాలను ప్రాసెసింగ్ చేస్తున్నామని తెలిపారు. 26 సొసైటీల ద్వారా పాలను సేకరించి, పాలతోపాటు ఇతర పాల ఉత్పత్తులను విజయ డైరీ ద్వారా తయారు చేసి, డిస్ట్రిబ్యూటర్ల ద్వారా మార్కెట్‌లో విక్రయిస్తున్నామని వివరించారు.

విజయ డైరీ ద్వారా రోజుకు 15 వేల లీటర్ల పాల సేకరణ లక్ష్యాన్ని చేరుకునేలా రైతులను పాడి పరిశ్రమ వైపు ప్రోత్సహించేందుకు కార్యాచరణ చేపడుతున్నామని డిప్యూటీ డైరెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో కాకతీయ విజయ డైరీ సొసైటీ చైర్మన్ ఎరుపు దేవేందర్, కమిటీ సభ్యులు సమ్మయ్య, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజినల్ మేనేజర్ చైతన్య, యూనియన్ బ్యాంక్ మేనేజర్ సత్యసాయి, పాడి రైతులు, డిస్ట్రిబ్యూటర్లు తదితరులు పాల్గొన్నారు.

# పంటలు కాపాడటమే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్రంలో ఏ ప్రాజెక్ట్ నుండి సాగు నీరు విడుదల చేయలేదు
- ఒక్క దేవాదుల ఎత్తిపోతల పథకం నుండి మాత్రమే సాగు నీరు విడుదల చేస్తున్నాం
- రైతులందరు నీటిని సద్వినియోగం చేసుకొని పంటలను కాపాడుకోవాలి
- వాస్తవాలు ప్రజల దృష్టికి రావాలి కానీ తప్పుడు ఆరోపణలు చేయడం సరైన పద్ధతి కాదు
- కేటీఆర్, హరీష్ రావులకు ఏదో జబ్బు ఉన్నట్లు ఉంది
- ఆనాడు కేసీఆరే బేసిన్ లు లేవు... బేషజాలు లేవు అన్నాడు....
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**రఘునాథపల్లి, ఆయుధం:** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని దేవాదుల రిజర్వాయర్ల ద్వారా రైతుల పంటలను కాపాడడం కోసం గత నెల రోజులుగా రిజర్వాయర్లలో నీటిని నింపేందుకు కృషి చేసి సాగు నీరు విడుదల చేస్తున్నట్లు స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. రఘునాథపల్లి మండలం అశ్వరావుపల్లి రిజర్వాయర్ నుండి పంట కాలువల ద్వారా ఎమ్మెల్యే కడియం శ్రీహరి నీటి పారుదల శాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులతో కలిసి సాగు నీరు విడుదల చేశారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ లో ఉన్న నీటి నిల్వలను ఎమ్మెల్యే గారు పరిశీలించారు. అశ్వరావుపల్లి రిజర్వాయర్ కింద చివరి ఆయకట్టు వరకు సాగు నీరు వెళ్లే విధంగా నీటి విడుదల చేయాలని అధికారులను ఆదేశించారు. కాలువ నుండి వెళ్లే నీరు ఎక్కడ నిరూపయోగం కాకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు సూచించారు. ప్రతీ నీటి చుక్కను పొదుపుగా వాడుకొని పంటలను కాపాడుకోవాలని రైతులను కోరారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని కొత్తగా వరి సాగు చేయకుండా ఇప్పటికే వేసిన వరి నాట్లను, ఆరుతడి పంటలను కాపాడుకోవాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ... ఎల్ నీనో ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని, రాష్ట్రంలోని 33జిల్లాల్లో తక్కువ వర్షపాతం నమోదు అయిందని తెలిపారు. కురిసిన కొద్దిపాటి వర్షాలకు, అందుబాటులో ఉన్న నీటి వనరులతో రైతులు ఆరుతడి పంటలు సాగు చెసుకుంటున్నారని కానీ ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో అవి కూడా ఎండిపోయే పరిస్థితి వచ్చిందని అన్నారు. కరువు పరిస్థితులలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు అండగా ఉండే దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా ఎండిపోతున్న పంటలను కాపాడాలని ముఖ్యమంత్రి కి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి కి విజ్ఞప్తి చేసి నెల రోజుల నుండి పంపుల ద్వారా నీటిని ఎత్తిపోసి రిజర్వాయర్లను నింపడం జరిగిందని వెల్లడించారు. మన నియోజకవర్గంలోని ధర్మసాగర్, ఘనపూర్, అశ్వరావుపల్లి, గండి రామారం, నవాబ్ పేట, బొమ్మకూరు రిజర్వాయర్లలో ప్రస్తుతం 50శాతానికి పైగా నీటి నిలువలు ఉన్నాయని దీని ద్వారా ఆన్ అండ్ ఆఫ్ పద్ధతిలో సాగు నీరు విడుదల చేయనున్నట్లు తెలిపారు. వీలైనంత వరకు నీటిని రైతుల పంటలను కాపాడేందుకు విడుదల చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు అందులో భాగంగానే ఈ రోజు అశ్వరావుపల్లి రిజర్వాయర్ ద్వారా సాగు నీరు విడుదలచేశామని, రేపు 14తేదీన గండి రామారం, ఎల్లుండి 15వ తేదీన బొమ్మకూరు రిజర్వాయర్ నుండి సాగు నీరు విడుదల చేయనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని చివరి ఆయకట్టు వరకు సాగు చేరే విధంగా చర్యలు తీసుకుంటామని రైతులు కాలువల ద్వారా వచ్చే నీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

బిఆర్ఎస్, బీజేపీ పార్టీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విషం కక్కుతున్నాయని ఆరోపించారు. బిఆర్ఎస్ డబ్బులు ఇచ్చి సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తోందని అన్నారు. వాస్తవాలను ప్రజల దృష్టికి తీసుకువెళ్ళలే తప్ప తప్పుడు ప్రచారాలు చేయడం సరైన పద్ధతి కాదని సూచించారు. కేటీఆర్, హరీష్ రావులకు ఏదో జబ్బు ఉన్నట్లు ఉందని, ప్రతీ రోజు మీడియాలో కనిపించకుండా ఉండలేకపోతున్నారని ఏద్దేవా చేశారు. మెడిగడ్డ కుంగిపోయిన రోజు బిఆర్ఎస్ పార్టీనే అధికారంలో ఉందని ఏవైనా అనుమానాలు ఉంటే అప్పుడే విచారణ చెయించాల్సి ఉండేదని అన్నారు. కేవలం వారి తప్పులను కప్పిపుచ్చుకోవడానికే ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఆనాడు కేసీఆరే బేసిన్ లు లేవు... బేషజాలు లేవు అన్నాడని అంటే ఎక్కడి నుండి ఎవరైనా ఎన్ని నీళ్ళైనా వాడుకోవచ్చని చెప్పాడని ఇప్పుడు మళ్ళీ గోదావరి, కృష్ణ నదులపై నీటి హక్కులు కోల్పోతున్నామని మాట్లాడుతున్నారని విమర్శించారు. అన్ని తెలిసి ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ చేసే అసత్యపు ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, వివిధ గ్రామాల సర్పంచులు, జిల్లా, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)




పేర్కొన్నారు.

అనంతరం వనదేవతల సన్నిధి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వితంతు మహిళలు, ఒంటరి మహిళలకు సంతృప్త స్థాయిలో పింఛన్లు అందించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని తెలిపారు. ఆగస్టు 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకున్న వారిని గతంలో అమల్లో ఉన్న నిబంధనల ప్రకారం పరిశీలించి అర్హులను ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. మేడారం కార్యక్రమాల అనంతరం ముఖ్యమంత్రి ములుగు జిల్లా కేంద్రం నకు చేరుకుని, రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీరాజ్ శాఖ ద్వారా మూడు విడతల్లో సుమారు రూ.16వేల కోట్లతో చేపట్టనున్న హ్యామ్ రోడ్ల పనులకు సంబంధించిన అభివృద్ధి పనుల పైలాన్‌ను గట్టమ్మ సమీపంలో ఆవిష్కరిస్తారని తెలిపారు.

ప్రతి గ్రామానికి మెరుగైన రహదారి అనుసంధానం కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ విధానంలో పెద్ద ఎత్తున రహదారి పనులను చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు.

అనంతరం ముఖ్యమంత్రి నూతన కలెక్టరేట్‌కు చేరుకుని తొలుత తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించి, నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని ప్రారంభిస్తారని మంత్రి తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ఆవరణంలో ఏర్పాటు చేసే సభలో ప్రజలు, అభిమానులను ఉద్దేశించి ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేసేందుకు ములుగు నియోజకవర్గ, జిల్లా ప్రజలు, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని మంత్రి ఆహ్వానించారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సీహెచ్ మహేందర్, సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవీందర్ చందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 5వ రోజు కొనసాగిన సీపీఐ పాదయాత్ర



**వరంగల్, ఆయుధం:** కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లాలో కొనసాగుతున్న పాదయాత్ర ఐదో రోజుకు చేరుకుంది. ఐదో రోజు పాదయాత్ర పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పాదయాత్రలో భాగంగా నాయకులు అన్నారం షరీఫ్ మార్కెట్ లో వ్యాపారులు, చిరు వ్యాపారులు, కూలీలు, సామాన్య ప్రజలను కలిసి వారి సమస్యలను తెలుసుకున్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, నిరుద్యోగం, రైతుల సమస్యలు, కార్మికుల ఇబ్బందులు, విద్యా-వైద్య రంగాల్లో పెరుగుతున్న ప్రైవేటీకరణ తదితర అంశాలపై ప్రజలతో చర్చించారు. ఈ సందర్భంగా AIYF తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డా. సయ్యద్ వలీ ఉల్లా క్వాద్రి మాట్లాడుతూ, భారతదేశ బలం ప్రజల ఐక్యతలోనే ఉందని అన్నారు. హిందూ, ముస్లిం, క్రైస్తవ, సిక్కు తదితర అన్ని వర్గాల ప్రజలు పరస్పర గౌరవంతో, సోదరభావంతో కలిసి జీవిస్తున్న దేశంగా భారత దేశానికి గొప్ప చరిత్ర ఉందని పేర్కొన్నారు. సీపీఐ ఆధ్వర్యంలో ఆగస్టు 9 నుంచి 14వ తేదీ వరకు కొనసాగుతున్న పాదయాత్రలో గ్రామాలు, మండల కేంద్రాలు, మార్కెట్ ప్రాంతాల్లో ప్రజలను కలుసుకుంటూ వారి సమస్యలను తెలుసుకుంటున్నామని నాయకులు తెలిపారు. ప్రజా సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాటం కొనసాగిస్తామని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న ఢిల్లీలో నిర్వహించనున్న "చలో ఢిల్లీ" కార్యక్రమానికి సంబంధించిన అంశాలను కూడా ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాషుమియా, సీపీఐ అసిస్టెంట్ కార్యదర్శి లక్ష్మణ్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రమేష్, బద్రి, కృష్ణ, రవి తదితరులు పాల్గొన్నారు.

# ఫైర్ సేఫ్టీ నిబంధనలు కచ్చితంగా పాటించాలి

- బల్దియా కమిషనర్ టి.వెంకన్న
- అభివృద్ధి పనుల పురోగతిపై క్షేత్రస్థాయి పరిశీలన



**వరంగల్, ఆయుధం:** నగర పరిధిలోని కమర్షియల్ భవనాల యాజమాన్యాలు ఫైర్ సేఫ్టీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ టి.వెంకన్న స్పష్టం చేశారు. ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ, భవనాల్లో అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన ఫైర్ సేఫ్టీ పరికరాలను నిబంధనల మేరకు ఏర్పాటు చేయాలని సూచించారు.

గురువారం హన్మకొండ పరిధిలో ఫైర్ సేఫ్టీ నిరభ్యంతర పత్రం (ఎన్ఓసీ) జారీకి సంబంధించి ఎర్రగట్టుగుట్ట వద్ద ఉన్న షైన్ పాఠశాలతో పాటు భీమారంలోని ఎస్ఎస్ కమర్షియల్ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన ఫైర్ సేఫ్టీ పరికరాలను కమిషనర్ పరిశీలించారు. అగ్ని ప్రమాదాల సమయంలో అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేలా పరికరాలు అందుబాటులో ఉన్నాయా, అవి నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేశారా అనే అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరికరాల ఏర్పాటు, నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు.

అనంతరం వరంగల్ పరిధిలో వివిధ అభివృద్ధి పనులను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బల్దియా ఆధ్వర్యంలో నిర్మాణాలు చేపట్టి పూర్తిచేసిన 22వ డివిజన్‌లోని సుజిత్‌సింగ్‌నగర్, 13వ డివిజన్‌లోని ఎం.హెచ్. నగర్‌లో నిర్మించిన సీబిట్ కమ్యూనిటీ హాల్ పనులను పరిశీలించారు. పూర్తయిన పనులకు సంబంధించి బిల్లుల చెల్లింపు ప్రక్రియ కోసం పనుల నాణ్యత, పురోగతి తదితర వివరాలను ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. 19వ డివిజన్ పరిధిలోని సొసైటీ కాలనీ సమీపంలో నిర్మిస్తున్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (యూపీహెచ్‌సీ) నిర్మాణ పనులను కూడా కమిషనర్ పరిశీలించారు. అలాగే కరీమాబాద్, బట్టల బజార్ ప్రాంతాల్లో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల పురోగతి, నాణ్యత, బిల్లుల చెల్లింపునకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ఫైర్ సేఫ్టీ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులో పూర్తి చేసి, పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపు ప్రక్రియను నిబంధనల మేరకు చేపట్టాలని సూచించారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో జిల్లా ఫైర్ అధికారి శంకర్ లింగం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సంతోష్ బాబు, డిప్యూటీ ఇంజనీర్ రంగారావు, స్టేషన్ ఫైర్ అధికారి రాజేశ్వర్ రావు, అసిస్టెంట్ ఇంజనీర్లు మురళీకృష్ణ, బాబు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ జెండాతో సైక్లింగ్



**హనుమకొండ, ఆయుధం;** జి జయరాజు పోలీస్ హెడ్ కానిస్టేబుల్ కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ నేను గత ఐదు సంవత్సరముల నుండి వరంగల్ ట్రైసిటీ అసోసియేషన్ సైకిల్ సభ్యుడను మన భారతదేశానికి స్వతంత్రం వచ్చి 80 సంవత్సరాలు కాబోతున్న సందర్భంగా 80 కిలోమీటర్లు సైకిల్ ర్యాలీ హనుమకొండ కాజీపేట వరంగల్ లో జాతీయ జెండాను చేత బూని తిరుగుతూ యువతకు స్ఫూర్తి నింపుతూ అదేవిధంగా డ్రగ్స్ కు బానిస కావద్దని యువతకు పిలుపునిచ్చారు.

# 'హర్ ఘర్ తిరంగా' బైక్ ర్యాలీ.

- దేశభక్తి చాటిచెప్పిన శివనగర్ మండల తిరంగా బైక్ ర్యాలీ!

**వరంగల్, ఆయుధం;** దేశభక్తిని చాటిచెప్పేలా శివనగర్ మండల పరిధిలో 'హర్ ఘర్ తిరంగా' బైక్ ర్యాలీని నిర్వహించారు. శివనగర్ మండల అధ్యక్షుడు మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ హాజరై, జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావాన్ని పెంపొందించేందుకే ప్రధాని నరేంద్ర మోడీ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమానికి పిలుపునిచ్చారని తెలిపారు. జాతీయ జెండా మన దేశ సార్వభౌమత్వానికి, సమగ్రతకు ప్రతీక అని, ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశ గౌరవాన్ని చాటాలని ఆయన కోరారు.

శివనగర్ మండల పరిధిలోని 34, 35, 36, మరియు 27వ డివిజన్లలోని వీధుల గుండా ఈ బైక్ ర్యాలీ సాగింది. దేశభక్తి నినాదాలు, త్రివర్ణ పతాకాలతో డివిజన్ల వీధులన్నీ మార్మోగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బైరి శ్యాంసుందర్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మదాసు రాజు, మండల నాయకులు వైట్ల గణేష్, తమ్మిశెట్టి క్రాంతి కుమార్, పోశాల సతీష్, సుర శ్రీనివాస్, బోడకుంట్ల శివశంకర్, జన్ను ప్రభాకర్, పిట్టల వెంకన్న, మహిళా మోర్చా నాయకురాలు మార్త ఉషారాణి, శెట్టి స్రవంతి, తోట సాగరిక మరియు జిల్లా, మండల, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వరంగల్ బార్దన్ మర్చంట్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

- అధ్యక్షునిగా కోరే వెంకటస్వామి
- ప్రధాన కార్యదర్శి మంద రమేష్ ఎన్నిక

**వరంగల్, ఆయుధం;** వరంగల్ బార్ధన్ మర్చంట్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగినది. అధ్యక్షునిగా కోరే వెంకటస్వామి, ఉపాధ్యక్షుడు చిట్టి మల్ల రవికుమార్, ప్రధాన కార్యదర్శి మంద రమేష్, సహాయ కార్యదర్శి దానం సతీష్, కోశాధికారి పరిమళ విజయ్ కుమార్, ఆర్గనైజర్స్ జంజీరాల మొగిలి, కమిటీ మెంబర్స్ కోరే కుమారస్వామి, చిరునోముల కృష్ణ, సంకసీతారామాంజనేయులు, గోనె రాము, తదితరులు ఎన్నికయ్యారు. నూతన కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం కరీమాబాద్ దసరా రోడ్డు లో గల మున్నూరు కాపు సంఘం భవనంలో ప్రమాణ స్వీకారం మహోత్సవ కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వరంగల్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు బొమ్మినేని రవీందర్ రెడ్డి హాజరవుతున్నారని బార్ధన్ అసోసియేషన్ ఎన్నికల అధికారి ముంజ సాయిబాబా తెలిపారు.

Edited, Printed, Published and Owned by **V.P.CHANDER.** On Behalf of **VNR MEDIA**. Printed at Pragathi Graphics # 6-8-231, Sagara Veedhi, Hanumakonda.
Published at 2-2-414, Nayeem Nagar, Hanumakonda, TS-506001. RNI: TEL TEL 2019/78717, Email: ayudamdaily@gmail.com. Contact: 98480-15695